నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 16-7-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 285 పేజీలు: 4 వెల: రూ.1/-

తెలంగాణలో 24 గంటల్లో 26.77 మి.మీ. వర్షపాతం నమోదు

హైదరాబాద్ , జులై 15:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో భారీ వర్షం కురిసింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో కూడా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే గడిచిన 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా 26.77 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణ వర్షపాతం కంటే మూడు రెట్లు అధికంగా వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 9.9 మి.మీ. మాత్రమే. బుధవారం కురిసిన వర్షానికి 20 మండలాల్లో 100 మి.మీ. కంటే ఎక్కువగా వర్షపాతం నమోదైంది.

గురువారం ఉదయం 8 గంటల వరకు మెదక్ జిల్లాలోని చేగుంటలో అత్యధికంగా 227.5 మి.మీ. వర్షపాతం, రంగారెడ్డి జిల్లాలోని తట్టి అన్నారంలో 216 మి.మీ., నాగోల్ పరిధిలోని బండ్లగూడలో 212.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ మూడు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరో 13 ఏరియాల్లో భారీ వర్షం కురవగా, 142 మి.మీ. నుంచి 192 మి.మీ. మధ్య వర్షపాతం నమోదైంది.

జూన్ 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య రాష్ట్రంలో 369.7 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, ఈ సమయంలో సాధారణ వర్షపాతం 236.33 మి.మీ. మాత్రమే. 17 జిల్లాల్లో

రికార్డు స్థాయిలో 60 శాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. మరో 13 జిల్లాల్లో 20 నుంచి 59 శాతం వరకు వర్షపాతం నమోదు కాగా, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

తెలంగాణ యువతకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్ , జులై 15: ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం (లినీతీర్రీట ఎనీబీబిష్ట బఎతిర్రీర్రీబ టజీఎ) సందర్భంగా తెలంగాణ యువతకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సాధించుకున్న రాష్ట్ర ఫలాలను వర్తమాన, భవిష్యత్తు యువత రానికి పూర్తిస్థాయిలో అందించేలా తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దు తున్నదన్నారు. అందుకు తగ్గట్టుగా పకడ్బందీ ప్రణాళికలను రచించి అమలు చేస్తున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. గత పాలనలో అన్నిరంగాల్లో శిథిలమైన మౌలిక వసతులను తీర్చిదిద్దుకుని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా పునరుజ్జీవింపచేసుకుంటూ వస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

సమ్మిళిత ఆర్థిక వృద్ధితోనే అసమానతలకు చెక్ : ఆర్బీఐ గవర్నర్

న్యూఢిల్లీ, జులై 15: పేదరికం, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సమ్మిళిత ఆర్థిక వృద్ధి కీలకమని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ స్పష్టం చేశారు. ఈ దిశగా భారత్ సుదీర్ఘ ప్రయాణం సాగించిందని చెప్పారు. అట్టడుగు వర్గాలకూ బ్యాంకు సేవలను అందుబాటులోకి తేవడం, ఆర్థిక ఉత్పత్తులను చేరవేయడం ద్వారా సమ్మిళిత ఆర్థిక వృద్ధి దిశగా అడుగులు పడ్డాయని అన్నారు. ఓ వాణిజ్య ఛానెల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్బీఐ గవర్నర్ గురువారం పాల్గొన్నారు.

కరోనా సెకండ్ వేవ్ తగ్గుముఖం పట్టడం, వ్యాక్సినేషన్ ప్రక్రియ ఊపందుకోవడంతో రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థ గాడినపడుతుందని చెప్పారు.ఆర్థిక వ్యవస్థ రికవరీ దిశగా కీలక సంకేతాలు వెల్లడవుతున్నాయని అన్నారు. అయితే మార్కెట్‌లో డిమాండ్ ఇంకా జోరందుకోలేదని పేర్కొన్నారు. రుతుపవనం ఆశాజనకంగా ఉండటంతో ఈసారి వ్యవసాయ దిగుబడులు పెరిగి సరఫరాలు మెరుగవుతయాని చెప్పారు. సెకండ్ వేవ్తో తయారీ, సేవల రంగం రికవరీకి విఘాతం కలిగిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వివరించారు.

ఎమ్మెల్యే భగత్ విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూల స్పందన

హైదరాబాద్ , జులై 15:నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని హాలియా, సాగర్ మున్సిపాలి టీల అభివృద్ధికి రూ.5 కోట్ల చొప్పున అదనంగా నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. అదేవిధంగా హాలియా మున్సిపాలిటీలో మెయిన్ డ్రైనేజ్, మినీ స్టేడియానికి నిధులను కేటాయించాల్సిందిగా విన్నవించారు. ఎమ్మెల్యే భగత్ విజ్ఞప్తులపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు నిధుల విడుదలకు హామీ ఇచ్చారు. దీనిపై భగత్ స్పందిస్తూ కేటీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

భారత్‌లో కరోనా థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉంది: యూబీఎస్ సర్వే

న్యూఢిల్లీ, జులై 15:భారత్‌లో త్వరలోనే కరోనా థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ యూబీఎస్ సెక్యూరిటీస్ వెల్లడించింది, డెల్టా వేరియంట్ వ్యాప్తి, కరోనా వైరస్ మ్యుటేషన్లతో థర్డ్ వేవ్ వస్తుందని పేర్కొంది. వ్యాక్సినేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటం గ్రామీణ ప్రాంతాల నుంచి వైరస్ కేసుల సంఖ్య పెరుగుతుండంటతో మూడో ముప్పు ఆందోళన రేకెత్తిస్తోందని యూబీఎస్ సెక్యూరిటీస్ ముఖ్య ఆర్థికవేత్త తన్వీ గుప్తా జైన్ పేర్కొన్నారు. సెకండ్ వేవ్ కొనసాగుతుండగానే థర్డ్ వేవ్ ముప్పు వెంటాడుతోందని, డెల్టా వేరియంట్ కేసుల పెరుగుదల, వైరస్ మ్యుటేషన్లు థర్డ్ వేవ్ ముప్పుకు సంకేతాలన్నారు.

మరోవైపు దేశంలో రోజూవారీ నమోదవుతున్న తాజా కేసులను చూస్తే మూడో ముప్పు క్రమంగా ఎదురవనుందని వెల్లడవుతోందని నివేదిక అంచనా వేసింది. ఇక వ్యాక్సినేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటం కూడా ఆందోళన రేకెత్తిస్తోందని పేర్కొంది. జూన్‌లో రోజుకు సగటున 40 లక్షల వ్యాక్సిన్ డోసులు వేయగా జులై 12న ఇది 34 లక్షలకు పడిపోయిందని, వ్యాక్సిన్ల కొరత వెంటాడటం వైరస్ కేసుల పెరుగుదలకు దారితీస్తుందని నివేదిక తెలిపింది. 18 ఏళ్లు పైబడిన వారిలో కేవలం 22.7 శాతం మంది తొలిడోసు తీసుకోగా కేవలం 5.4 శాతం జనాభానే వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకుందని యూబీఎస్ సెక్యూరిటీస్ సర్వే పేర్కొంది.

రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

వారణాసి, జులై 15:: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ కాశీలో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. జపాన్ దేశ సహకారంతో ఆ కేంద్రాన్ని నిర్మించారు. కాశీ అంటే శివుడు అని, రుద్రాక్ష్ లేకుండా ఆ నగరం అభివృద్ధి చెందినట్లు ఎలా చెబుతామని ఆయన అన్నారు. కాశీ పట్టణం ఇప్పుడు రుద్రాక్షను ధరించినట్లు ఆయన తెలిపారు. ఇక నుంచి ఆ పట్టణ శోభ మరింత పెరుగుతుందని ప్రధాని చెప్పారు. వారాణాసిలో పర్యటిస్తున్న ప్రధాని అక్కడ 1500 విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. కన్వెన్షన్ సెంటర్‌లో రుద్రాక్ష మొక్కను నాటారు.

ఈ సందర్భంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా మాట్లాడారు. వారణాసిలో రుద్రాక్ష్ సెంటర్‌ను నిర్మించినందుకు ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని యోషిడే సుగాకు ఆయన కృతజ్ఞతలు ఎతలిపారు. ఇండో-జపాన్ స్నేహానికి రుద్రాక్ష్ సెంటర్ సంకేతంగా నిలుస్తుందని యోగి అన్నారు.

ఆధునిక సాంకేతికతో రుద్రాక్ష్‌ను నిర్మించారు. సుమారు 1,200 మంది కూర్చునే సామర్థ్యం కలిగి ఉంది. రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్‌ను జపనీస్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) సహకారంతో నిర్మించారు. దాదాపు 200 కోట్ల వ్యయంతో మూడు ఎకరాల విస్తీర్ణంలో వారణాసిలోని సిగ్రా ప్రాంతంలో దీన్ని నిర్మించారు. ఈ సెంటర్ లో అన్ని రకాల అంతర్జాతీయ సమావేశాలు, సంగీత కచేరీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూనే అందుకు కావాల్సిన సదుపాయాల్ని అందించనున్నారు.

డెల్టా వేరియంట్ కేసులు పెరగవచ్చు డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక..

న్యూఢిల్లీ, జులై 15:కరోనా డెల్టా వేరియంట్ ఇప్పట్లో ప్రపంచాన్ని వదిలేలా లేదు..చిఊ విడుదల చేసిన తాజా వివరాల్లో ఈ విషయాన్ని తేల్చిచెప్పింది. డెల్టా వేరియంట్ వ్యాప్తి ముమ్ముందు మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని తెలిపింది?డెల్టా వేరియంట్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన కొవిడ్ కేసుల వివరాలను వెల్లడించింది. ఈ నెల 13 నాటికి 111 దేశాల్లో డెల్టా వేరియంట్‌ను గుర్తించినట్లు పేర్కొంది. రాబోయే నెలల్లో ప్రపంచవ్యాప్తంగా ఇది ప్రబలే ప్రమాదం ఉందని తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా గత వారం11 వరకు 30 లక్షల కేసులు నమోదయ్యాయి. అంతకు ముందు వారంతో పోల్చితే పది శాతం ఎక్కువ. గత తొమ్మిది వారాలుగా మరణాల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

ముందు వారంతో పోల్చితే 55 వేల మరణాలతో 3 శాతం పెరిగింది. అలాగే కొవిడ్ కేసుల సంఖ్య కూడా 3.7 లక్షల నుంచి 4 లక్షలకు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకూ నమోదైన కేసుల సంఖ్య 18.6 కోట్లు కాగా, మరణాల సంఖ్య 40 లక్షలు దాటింది. ఈ వారం అమెరికా మినహా అన్ని దేశాల్లో కేసులు పెరిగాయి. 178 దేశాల్లో ఆల్ఫా వేరియంట్, 123 దేశాల్లో బీటా వేరియంట్, 75 దేశాల్లో గామా వేరియంట్ కేసులు నమోదైనట్లు వివరించింది.

తాజా గణాంకాల ప్రకారం ఇతర వాటికంటే డెల్టా వేరియంట్ ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగవ వంతు(24.7 శాతం) మంది కనీసం ఒక డోసైనా వ్యాక్సిన్ తీసుకున్నట్లు వెల్లడించింది.

కన్నులపండువగా బల్కంపేట ఎల్లమ్మ రథోత్సవం



పాత వరద వీడియోలు సర్క్యులేట్ చేస్తే చట్టపరమైన చర్యలు

హైదరాబాద్ , జులై 15: అల్లరి మూకలకు రాచకొండ పోలీసుల హెచ్చరిక. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పాత వరద వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంది. ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో తొలకరి జల్లులు ఊపందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి నుంచి పలు సోషల్ మీడియా వేదికల్లో పాత వరద వీడియోలనే తాజావిగా పేర్కొంటూ అల్లరి రాయుళ్లు సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ వీడియోలు లోతట్టు నివాస ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కావునా వీడియోలు షేర్ చేసే ముందుకు ఓసారి వెరిఫై చేసుకోవాలన్నారు. ప్రజలను భయాందోళనకు గురిచేసేలా పాత వీడియోలను షేర్ చేసే వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర అధికారులతో కలిసి స్థానిక పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి కేటీఆర్ లేఖ

హైదరాబాద్ , జులై 15:కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు రాష్ట్ర మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. నగరంలోని కంటోన్మెంట్‌లో ప్రభుత్వ రోడ్లు మూసివేయొద్దని లేఖలో ఆయన కోరారు. స్థానిక సైన్యాధికారులు ఇష్టారీతిన రోడ్లు మూసివేస్తున్నారని పేర్కొన్నారు. రోడ్ల మూసివేత వల్ల నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావునా కంటోన్మెంట్ రోడ్లు మూసివేయకుండా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి కేటీఆర్ కోరారు.

హింసించే భార్యపై కేసు నమోదు చేయవచ్చు: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, జులై 15:లాక్ డౌన్ కారణంగా దేశవ్యాప్తంగా గృహ హింస కేసులు పెరిగాయి. మానసిక, శారీరక, లైంగిక, ఆర్థికంగా ఇలా అనేక రకాలుగా మహిళలు వేధింపులకు గురవుతున్నారు. ఈ కొద్దికాలంలోనే గృహ హింస చట్టం కింద కేసులు భారీగా నమోదయ్యాయి. అయితే ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు ముందుకు ఓ పిటిషన్ వచ్చింది. దానిపై విచారించిన న్యాయస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

ఈ మేరకు గృహహింస చట్టంపై సుప్రీంకోర్టు సంచలన ప్రకటన చేసింది. ఇకనుంచి మహిళలపై కూడా గృహ హింస కేసులు పెట్టవచ్చని స్పష్టం చేసింది. 'భార్యలను భర్తలు వేధించడమే కాదు.. భార్యలూ భర్తలను వేధిస్తున్నారు' అనే పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇకనుంచి భర్తను హింసించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. భర్తలు కూడా న్యాయం కోసం పోరాడవచ్చని తెలిపింది.

కాగా మహిళలపై రోజురోజుకూ జరుగుతున్న ఘోరాలను అరికట్టేందుకు 2006లో గృహ హింస నిరోధక చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అయినా మహిళలకు వేధింపులు తప్పడం లేదు. అయితే కొందరు మహిళలు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని.. భార్యా బాధితులు అంటున్నారు. ఈ క్రమంలో వేసిన పిటిషన్‌పై విచారించిన ఢిల్లీ హైకోర్టు.. భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని స్పష్టం చేసింది.

సుందర్‌లాల్ బహుగుణకు భారతరత్న ఇవ్వాలి'

న్యూఢిల్లీ, జులై 15: ప్రముఖ పర్యావరణవేత్త సుందర్‌లాల్ బహుగుణకు దేశంలోని అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇవ్వాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయనున్నట్లు గురువారం తెలిపారు. చిప్కో ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన బహుగుణ గత మే 21న మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఢిల్లీ శాసన సభలో జరిగిన కార్యక్రమంలో బహుగుణకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మొక్కను నాటి, బహుగుణ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బహుగుణను చూసి దేశమే కాదు, మొత్తం ప్రపంచమే గర్వపడుతుం దన్నారు. ఆయన జీవితంలోని ప్రతి క్షణం ప్రజలకు స్ఫూర్తినిస్తుందన్నారు. ఆయన పర్యావరణానికి చేసిన సేవలకు అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను ఇవ్వాలన్నారు.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ జ్ఞానానంద కవీశున
ప్రాణాధిక మైన ఆప్త పాలి 'శ జదువన్
మానిఆదరు కవికింగల
జ్ఞానపు తెలయంగ నరును చరితార్థతలోన్ ॥

-రాధశ్రీ

(జులై 16 ఎస్.టి. జ్ఞానానంద కవి జయంతి..)

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

భారత్‌లో కొనసాగుతున్న అతి పెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్

16 జనవరి 2021న ప్రారంభమైన కోవిడ్-19 టీకా ఉద్యమంతో నేటికి దేశవ్యాప్తంగా 38.1 కోట్ల మంది టీకా మందు తీసుకున్నారు. వీరిలో తొలి డోస్ పొందిన వారు 29.6 కోట్లు, రెండు డోసులు పూర్తి చేసుకున్న వారు 6.98 కోట్లు ఉన్నారు. 11 జూలై గణాంకాల ప్రకారం దేశంలో పురుషులు 19.95 కోట్లు, స్త్రీలు 17.25 కోట్లు టీకాలను పొందగలిగారు. కోవిషీల్డ్ టీకా పొందిన వారు 32.6 కోట్లు, కోవాక్జిన్ టీకాను 4.62 కోట్ల జనులు వేయించుకున్నారు. దినదినం ఈ అత్యవసర కార్యక్రమం ఉద్యమంలా సాగుతూ జూలై 2 - 9 మధ్య 2.76 కోట్లు టీకాలు ఇవ్వడం జరిగింది. 20 జూన్ ఒకే రోజున అత్యధికంగా 81 లక్షల టీకాలు వేయడంలో దేశ వైద్య వ్యవస్థ సఫలీకృతం అయ్యింది. ఇదే వేగాన్ని కొనసాగిస్తే నెలకు 10 కోట్ల ప్రజలకు టీకాలు అందిస్తూ, డిసెంబర్-2021 నాటికి అదనంగా 60 కోట్ల జనులను (40 కోట్లు తొలి డోసుతో 20 కోట్లు రెండవ డోసుతో) కవర్ చేయవచ్చని తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం వేగాన్ని పెంచుకుంటూ స్థిరంగా నడుస్తున్నది. మన దేశంలో మె?త్తంగా 18-ఏండ్లు దాటిన 94 కోట్లకు పైగా జనాలకు టీకాలు అందాల్సి ఉంది. 18-ఏండ్ల లోపు జనాభా 40 కోట్లుగా ఉంది. కరోనా వ్యాప్తి అధికంగా నమోదైన ఢిల్లీ, ముంబాయ్ మహానగరాల్లో దినసరి కేసుల సంఖ్య పడిపోయింది. నిపుణులు ఊహించినట్లు 3వ వేవ్ తీవ్రంగా వ్యాపిస్తే ప్రాణనష్టాన్ని నివారించడానికి టీకాలు వేయడమే ఏకైక మార్గమని గమనించాలి. కరోనా కారు మబ్బులు కమ్మిన వేదలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం 26,000 కోట్ల ఆహార ధాన్యాల సబ్సిడీని 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' కింద విడుదల చేయడంతో పాటు ఆక్సీజన్ కొరతను కొన్ని రోజుల్లోనే తీర్చగలగటం సంతోషదాయకం. నేడు రోజుకు 5 - 7 మిలియన్ల డోసుల టీకా మందు వేయగలిగితే కేంద్ర ప్రభుత్వ టీకా ఉద్యమం సఫలం అయినట్లే అని నమ్మాలి.

ప్రపంచవ్యాప్తంగా అమెరికా, ఇండియా, చైనా దేశాలు అత్యధిక టీకా మందులు ఉత్పత్తి చేస్తున్నారు. 2021 చివరి నాటికి ఏడాదికి అమెరికాలో 4.69 బిలియన్ డోసులు, ఇండియాలో 3.13 బిలియన్ డోసులు, చైనాలో 1.90 బిలియన్ డోసులు తయారు చేయనున్నాయి. అమెరికాలో తయారైన టీకాల ధరతో పోల్చితే ఇండియాలో చవకగా ఉత్పత్తి జరుగుతోంది. ఈ కారణంగా ప్రపంచ దేశాలన్నీ టీకా డోసుల కోసం ఇండియా వైపు చూస్తున్నాయి. స్రుత్నిక్-వి టీకాను రూపొందించిన రష్యా తమ అవసరాలను తీర్చలేకుండా ఉంది. అధిక జనాభా కలిగిన భారత్‌లో 18-ఏండ్లు దాటిన 94 కోట్ల జనాభాకు రెండు డోసులు అందించానే లక్ష్యంతో అతి పెద్ద టీకా కార్యక్రమం అతి వేగంగా ముందుకు సాగుతున్నది. భారత ప్రభుత్వ చేపట్టిన పటిష్ట పథక ప్రణాళికతో టీకా ఉద్యమం వేగం పుంజుకుంది. భారత్‌లో తొలి దశలో కరోనా వారియర్స్‌గా వైద్య సిబ్బంది, పోలీస్, మునిసిపల్ సిబ్బందికి టీకాలు వేశారు. అనంతరం 45 ఏండ్లకు పైబడిన ప్రజలకు, తరువాత 18 ఏండ్ల పైబడిన వారికి పద్ధతి ప్రకారం వ్యాక్సినేషన్ పరుగులిడింది. రెండు డోసుల టీకాలతో 92 శాతం ప్రజలు ఆసుపత్రులకు దూరంగా త్వరగా రికవర్ అయ్యారని తెలుస్తున్నది. మన దేశంలో సీరమ్ ఇనిస్టిట్యూట్ ద్వారా నెలకు 10 కోట్లు, భారత్ బయోటెక్ 7.8 కోట్ల టీకాలు ఉత్పత్తి చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో రష్యన్ స్పుత్నిక్-వి, ఫైజర్, మడెర్నాలు కూడా తమ టీకా ఉత్పత్తులను భారత మార్కెట్‌లో ప్రవేశ పెట్టనున్నాయి. అధిక కరోనా కేసులు గుర్తించిన కేరళ, గుజరాత్, జమ్ము అండ్ కాశ్మీర్‌లలో 42 శాతం కన్న అధిక జనులు కనీసం ఒక డోసు టీకాను పొందగలిగారు. చిన్న రాష్ట్రాల్లో హిమాచల్‌లో 61.5 శాతం, ఉత్తరాఖండ్‌లో 47.4 శాతం జనాభా తొలి డోసును పొందగలిగారు. యుపీలో తొలి డోసు 19.9 శాతం, రెండవ డోసు 3.5 శాతం జనులకు మాత్రమే అందడం విచారకరం. ఇదే క్రమంలో బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో కూడా టీకా ఉద్యమం నత్తనడకన జరుగుతోంది. 13 జూలై రోజున దేశవ్యాప్తంగా 30,000 కేసులు మాత్రమే నమోదు కావడంతో పాటు పాజిటివిటీ రేటు 2.1 శాతం వరకు తగ్గడం కొంత ఊరటనిస్తున్నది. మే 07న ఒకే రోజు అత్యధికంగా 4.14 లక్షల కేసులు నమోదై, పాజిటివిటీ రేటు 10 శాతం వరకు పెరగడమనే చేదు వాస్తవాన్ని దాటి వచ్చాం. మన దేశంలో రోజుకు 10,000 లోపు కేసులు 3 వారాలు నమోదైతేనే కరోనా భయం తొలగినట్లుగా ఊపిరి పీల్చుకోవచ్చు. ఈ దశలో ఇన్‌ఫ్లుయెంజా ఫ్లూ వైరస్‌లా కరోనా కూడా శాంతిస్తూ, పాండెమిక్ నుంచి ఎండెమిక్ స్థాయికి చేరవచ్చని ఆశిస్తున్నారు. నేడు 18-ఏండ్ల లోపు యువత/పిల్లలకు టీకాలు అందుబాటులోకి తేవడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయని మరువరాదు. అమెరికాలో 12- ఏండ్లు దాటిన యువతకు కూడా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మన వరకు రావడానికి మరికొంత సమయం పట్టవచ్చు. కరోనా కట్టడికి ఏకైక ఉత్తమమైన మార్గంగా టీకాల ఉద్యమాన్ని సవాళుగా తీసుకొని భారత ప్రభుత్వం అర్హత కలిగిన ప్రజలందరికీ టీకా మందులను సత్వరమే అందుబాటులోకి తేవడానికి కేంద్రప్రభుత్వం సఫలీకృతం కావాలని కోరుకుందాం. థర్డ్ వేవ్ అంటకుండా తగు జాగ్రత్తలు తీసుకుందాం. మనం రమ్మంటేనే మరో వేవ్ వస్తుందన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపును సదా గుర్తుంచుకుంటూ, ఆయురారోగ్యాలతో జీవనయానం కొనసాగిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

దేశంలో తొలి ఎలక్ట్రానిక్ కరోనా టెస్టు కిట్

న్యూఢిల్లీ, జులై 15:ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ శివ్ గోవింద్ సింగ్ భారతదేశపు మొట్టమొదటి రాపిడ్ ఎలక్ట్రానిక్ కోవిడ్ -19 ఆర్ఎన్ఎ టెస్ట్ కిట్ "కోవిహోమ్" ను అభివృద్ధి చేశారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ పరిశోధకులు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ శివ్ గోవింద్ సింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-శక్తితో కూడిన కోవిడ్-19 టెస్ట్ కిట్ ను అభివృద్ధి చేశారు. దీంతో ఇంట్లో కరోనా టెస్ట్ చేసుకోవచ్చు. ఈ టెస్టింగ్ కిట్ తో కరోనా ఉందా? లేదా? అన్నది 30 నిమిషాల్లో ఫలితాలు ఇస్తుంది. అతి తక్కువ ఖర్చుతో దీనిని రూపొందించారు. అయితే, దీనిని ఐసీఎంఆర్ ఆమోదం పొందాల్సి ఉంది. భారీ ఖర్చుతో కూడుకున్న ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షలకు ఇది ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని పరికరం తయారు చేసిన శాస్త్రవేత్తలు ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అన్ని పరీక్ష విధానాల ధరల కంటే ఇదే అతి తక్కువ అని శాస్త్రవేత్తలు

పంజాబ్ పీసీసీ చీఫ్‌గా నవజోత్ సిద్ధూ!

న్యూఢిల్లీ, జులై 15:పంజాబ్ కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలు చెక్ పెట్టేందుకు ఆపార్టీ అధిష్టానం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్, మాజీ మంత్రి నవజోత్ సింగ్ సిద్దు మధ్య విభేదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరికీ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యోచిస్తోంది. ఈ క్రమంలోనే నవజ్యోత్ సింగ్ సిద్దుకు పంజాబ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. సీఎంగా అమరీందర్ సింగ్ కొనసాగనుండగా.. నవజోత్ సింగ్ సిద్దుకు పీసీసీ పగ్గాలు ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మరో ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు కూడా నియమించనున్నారు. ఇందులో ఒకటి దళితులకు ఇవ్వాలని అధిష్టానం యెచిస్తోంది.

వచ్చే ఏడాది పంజాబ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో ఇద్దరు సీనియర్ నేతల మధ్య విభేదాలు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆందోళనకు గురి చేసింది. దీనిపై అసెంబ్లీ ఎన్నికలపై పడే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ హైకమాండ్ అప్రమత్తమైంది. పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్‌కు రాహుల్ గాంధీ అండదండలుండగా, నవజోత్ సింగ్ సిద్దుకు మద్దతుగా ప్రియాంక గాంధీ ఉంది. పంజాబ్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న అమరీందర్, నవజ్యోత్ సింగ్ సిద్దుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు రాహుల్, ప్రియాంకలు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిర్చింది.

ఇటీవల సీఎం అమరీందర్ సింగ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని పార్టీ పరిస్థితిపై ఆమెకు వివరించారు. అనంతరం అమరీందర్, సిద్ధూల మధ్య రాజీకి సోనియా ప్రయత్నించారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే, పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తాను అంగీకరిస్తానని సిద్ధూ ప్రకటించడం గమనార్హం.

బావిలో ఊపిరాడక నలుగురు మృతి



కేరళ, జులై 15: కేరళలోని కొల్లం జిల్లాల్లో విషాదం చోటు చేసుకున్నది. బావిలోకి దిగి నలుగురు వ్యక్తులు ఊపిరాడక మృత్యువాతపడ్డారు. గురువారం ఉదయం నలుగురు బావిలో సిల్ట్‌ను తొలగించేందుకు బావిలోకి దిగారు. ఈ క్రమంలో బావిని శుభ్రం చేస్తున్న సమయంలో విషవాయువులు వెలువడ్డాయి. వాటిని పీల్చుకోవడంతో ఊపిరాడక కొట్టుమిట్టాడుతూ నలుగురు మృతి చెందారు.

కాగా బావిలోనే చనిపోయిన నలుగురిని బయటకు వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అగ్నిమాపక, రెస్క్యూ విభాగం సభ్యుడు సైతం సంఘటనా స్థలంలోనే కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని అధికారులు అతన్ని ఆసుపత్రిలో చేర్పించారు. మృతులు సోమరాజన్ (54), రాజన్ (35), మనోజ్ (32), శివప్రసాద్ (24)గా గుర్తించారు. మృతదేహాలను బావిలో నుంచి బయటకు తీసి కొల్లం జిల్లా ఆసుప్రతికి తరలించారు.

'ప్రపంచ యువత నైపుణ్య దినం' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 15:నవతరం లో నైపుణ్యాల ను అభివృద్ధి పరచడం అనేది ఒక దేశీయ అవసరం గా ఉందని, అంతేకాకుండా, ఈ తరం వారు మన గణతంత్రాన్ని 75 సంవత్సరాల నుంచి 100 సంవత్సరాల వైపునకు తీసుకు వెళ్ళనున్న కారణం గా ఈ కార్యక్రమం ఆత్మనిర్భర్ భారత్ కు పునాది గా ఉందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. గడచిన ఆరు సంవత్సరాల లో లభించిన ప్రయోజనాల ను ఊతం గా తీసుకొని స్కిల్ ఇండియా మిశన్ కు జోరు ను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. 'వరల్డ్ యూత్ స్కిల్ డే' సందర్భం లో ప్రధాన మంత్రి ప్రసంగించారు.

భారతీయ సంస్కృతి లో నైపుణ్యాల కు ఉన్నటువంటి ప్రాధాన్యాన్ని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. నైపుణ్యాల ను అభివృద్ధి పరచుకోవడాని కి ప్రాముఖ్యాన్ని ఇవ్వడాని కి, 'మరిన్ని నైపుణ్యాల ను అలవరచుకోవడానికి', సమాజం ప్రగతి కి మధ్య ఒక లంకె ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయ దశమి, అక్షయ తృతియ, విశ్వకర్మ పూజ.. ఇవి నైపుణ్యాల ను ఒక పండుగ లా జరుపుకొనే సంప్రదాయాలు గా ఉన్నాయని శ్రీ నరేంద్ర మోదీ వివరించారు. ఈ సంప్రదాయాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, వడ్రంగులు, కుమ్మరి కార్మికులు, లోహ శ్రామికులు, పారిశుధ్య శ్రామికులు, తోటల లో పని చేసేవారు, నేత కార్మికులు వంటి నైపుణ్యం కలిగిన వృత్తుల కు తగిన మర్యాద ను ఇవ్వాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. చాలా కాలం పాటు దాస్యం లో మగ్గిన కారణం గా మన సామాజిక, విద్య వ్యవస్థ లో నైపుణ్యాల కు ప్రాముఖ్యం అనేది పలుచన అయిందని ప్రధాన మంత్రి అన్నారు.

చదువు అనేది మనకు ఏమి చేయాలో బోధిస్తుందని, కాగా, నైపుణ్యం అనేది వాస్తవిక కార్యనిర్వహణ లో మనకు దారిని చూపిస్తుందని, మరి స్కిల్ ఇండియా మిశన్ తాలూకు మార్గదర్శక సూత్రం ఇదేనని ప్రధాన మంత్రి చెప్పారు. 1.25 కోట్ల పైచిలు కు యువజనులు 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' లో భాగంగా శిక్షణ ను అందుకొన్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నిత్య జీవితం లో నైపుణ్యాల అవసరం ఎంతయినా ఉందని ప్రధాన మంత్రి చెప్తూ, నేర్చుకోవడం అనే ప్రక్రియ సంపాదన దశ కు చేరుకోవడం తో ఆగిపోకూడదన్నారు. నైపుణ్యం కలిగిన వ్యక్తి మాత్రమే నేటి ప్రపంచం లో ఎదుగుతారని ఆయన అన్నారు. ఇది ఇటు వ్యక్తుల కు, అటు దేశాల కు వర్తిస్తుందని చెప్పారు. ప్రపంచానికి తెలివైన, నేర్పరులైన శ్రామికుల సేవల ను సమకూర్చడం అనేది మన యువత కు నైపుణ్యాల బోధన కు సంబంధించిన మన వ్యూహం లో కీలకం కావాలని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తం గా నైపుణ్యాల పరం గా అంతరం ఏ మేరకు ఉన్నదీ గుర్తించే దిశ లో అడుగులు పడటాన్ని ఆయన ప్రశంసించారు. దీనితో సంబంధం ఉన్న వర్గాలు స్కిల్, రీ-స్కిల్, మరియు అప్-స్కిల్ తాలూకు ప్రయత్నాల ను ఆపకుండా కొనసాగిస్తూనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక విజ్ఞానం శరవేగం గా మారుతూ ఉన్న కారణం గా సరికొత్త నైపుణ్యాల కు భారీ గిరాకీ ఏర్పడబోతోందని, ఈ కారణం గా స్కిల్, రీ-స్కిల్, అప్-స్కిల్ వేగాన్ని అందుకోవలసి ఉందని ఆయన అన్నారు. మనకు ఉన్న నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి ఏ విధం గా మహమ్మారికి వ్యతిరేకం గా ఒక ధీటైన యుద్ధం చేయడం లో సాయపడిందీ ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు.

బలహీన వర్గాల వారికి నైపుణ్యాల ను అందించడం అనే అంశానికి బాబా సాహెబ్ ఆమ్బేడ్ కర్ ఎక్కడలేని ప్రాధాన్యాన్ని కట్టబెట్టారని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. స్కిల్ ఇండియా మిశన్ ద్వారా దేశం బాబా సాహెబ్ కన్న కలల ను నెరవేర్చుతోందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఉదాహరణ కు తీసుకోవలసి వస్తే, 'గోయింగ్ ఆన్ లైన్ యాజ్ లీడర్స్' - (జిఒఎఎల్) వంటి కార్యక్రమాలు ఆదివాసీ వర్గాల వారికి

కళలు, సంస్కృతి, హస్తకళలు, వస్త్రాలు, డిజిటల్ లిటరసీ.. వంటి రంగాల లో చేయూతను అందిస్తున్నాయని, దీని ద్వారా ఆదివాసీ జన సంఖ్య లో నవ పారిశ్రామికత్వం వేళ్ళూనుకొంటోందని ఆయన అన్నారు. అదే విధంగా వన్ ధన్ యోజన ఆదివాసీ సమాజాని కి కొత్త కొత్త అవకాశాల తో ముడిపెడుతోందని ఆయన చెప్పారు. "రాబోయే రోజుల లో మనం ఆ తరహా ప్రచార ఉద్యమాల ను మరింత ఎక్కువగా చేపట్టవలసిన అవసరం ఉందని, మరి మనం ఆత్మనిర్భర్ భారత్ ద్వారా మనతో పాటు దేశాన్ని కూడా నైపుణ్యవంతం గా మలచుకోవాలని" సూచిస్తూ, ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ముగించారు.

ప్రజాభిప్రాయ సేకరణకు డ్రోన్ల నిబంధనలు, 2021 ముసాయిదాను విడుదల చేసిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జులై 15:ప్రజాభిప్రాయ సేకరణకు నూతనంగా రూపొందించిన డ్రోన్ల నిబంధనల 2021 ముసాయిదాను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. నమ్మకం, స్వీయ నియంత్రణ,కొంతమేరకు మాత్రమే పర్యవేక్షణ ఉండే విధంగా వీటిని రూపొందించారు. యూఏఎస్ నిబంధనలు (2021 మార్చి 12న విడుదల అయినవి) స్థానంలో నూతన డ్రోన్ల నిబంధనలు 2021 అమలులోకి వస్తాయి. వీటిపై 2021 ఆగస్ట్ అయిదవ తేదీ వరకు ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తారు.

డ్రోన్ నిబంధనలు 2021 రూపొందించడానికి పరిగణనలోకి తీసుకున్న ముఖ్య అంశాలు :

1. అనుమతుల రద్దు: ప్రత్యేకమైన ప్రామాణీకరణ సంఖ్య, ప్రత్యేకమైన ప్రోటోటైప్ గుర్తింపు సంఖ్య, ధృవీకరణ పత్రం, నిర్వహణ ధృవీకరణ పత్రం, దిగుమతి క్లియరెన్స్, ఇప్పటికే ఉన్న డ్రోన్‌ల అంగీకారం, ఆపరేటర్ అనుమతి, ఆర్ అండ్ డి సంస్థ నుంచి అనుమతి , విద్యార్థి రిమోట్ పైలెట్ లైసెన్స్, రిమోట్ పైలట్ బోధకుని నుంచి , డ్రోన్ పోర్ట్ ఆథరైజేషన్ మొదలైనవి
2. పత్రాల సంఖ్య 25 నుంచి ఆరుకి తగ్గింపు
3. తక్కువ స్థాయికి ఫీజుల తగ్గింపు.డ్రోన్ పరిమాణం తో సంబంధం ఉండదు .
4. 'అనుమతి లేదు - టేకాఫ్ లేదు' (ఎన్‌పిఎన్‌టి), రియల్ టైమ్ ట్రాకింగ్ బెకన్, జియో-ఫెన్సింగ్ వంటి భద్రతా అంశాలను తరువాత ఖరారు చేయడం జరుగుతుంది. వీటిని అమలులోకి తేవడానికి ఆరు నెలల గడువు లభిస్తుంది.
5. వ్యాపార-స్నేహపూర్వకంగా వుండే విధంగా ఆన్ లైన్ వ్యవస్థగా ఏక గవాక్షంగా డిజిటల్ స్కై ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయబడుతుంది.
6. డిజిటల్ స్కై ప్లాట్‌ఫామ్‌లో కనీస వ్యక్తిగత కార్యకలాపాలు ఉంటాయి. అనుమతులలో ఎక్కువ భాగం స్వీయ-ఉత్పత్తి చేయబడతాయి.
7. డిజిటల్ స్కై ప్లాట్‌ఫామ్‌లో గ్రీన్ , ఎల్లో మరియు రెడ్జో స్లతో ఇంటరాక్టివ్ గగనతల మ్యాప్ ప్రదర్శించబడుతుంది.
8. విమానాశ్రయ చుట్టుకొలతలో ఎల్లో జోన్ 45 కిలోమీటర్ల నుంచి 12 కిలోమీటర్లకు కుదించబడుతుంది.
9. గ్రీన్ జోన్లలో 400 అడుగులు, విమానాశ్రయం నుంచి ఎనిమిది నుంచి 12 కిలోమీటర్ల దూరం వరకు ఫ్లైట్ పర్మిషన్ అవసరం ఉండదు.
10. చిన్న డ్రోనులు (వాణిజ్యేతర ఉపయోగం కోసం), నానో డ్రోనులు మరియు ఆర్ అండ్ డి సంస్థలకు పైలట్ లైసెన్స్ అవసరం ఉండదు.
11. భారతదేశంలో నమోదు చేసుకున్న విదేశీ యాజమాన్యంలోని కంపెనీల డ్రోన్ కార్యకలాపాలకు ఎటువంటి పరిమితి ఉండదు.
12. డ్రోన్లు మరియు డ్రోన్ భాగాల దిగుమతిని డిజిఎఫ్‌టి నియంత్రిస్తుంది.
13. ఏదైనా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ జారీకి ముందు భద్రతా అనుమతి అవసరం ఉండదు.
14. ఆర్‌అండ్‌డి సంస్థలకు ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికేట్, ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్య, ముందస్తు అనుమతి మరియు రిమోట్ పైలట్ లైసెన్స్ అవసరం ఉండదు.
15. డ్రోన్ నిబంధనల 2021 పరిధిలోకి వచ్చే డ్రోన్ల బరువును 300 కిలోల నుండి 500 కిలోలకుపెంచడం జరిగింది. ఇది డ్రోన్ టాక్సీలను కూడా వర్తిస్తుంది.
16. డ్రోన్ శిక్షణ మరియు పరీక్షలు అధీకృత డ్రోన్ పాఠశాల నిర్వహిస్తుంది. శిక్షణ ప్రమాణాలను, డ్రోన్ పాఠశాలలను పర్యవేక్షణ మరియు ఆన్‌లైన్‌లో పైలట్ లైసెన్స్‌ల జారీ అంశాలను డీజీసీఏ అమలు చేస్తుంది.
17. ఎయిర్ వర్తినెస్ సర్టిఫికెట్ను జారీ చేసే అధికారాన్ని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా దాని ఆమోదం పొందిన సంస్థలు కలిగి ఉంటాయి.
18. తయారీదారు స్వీయ-ధృవీకరణ మార్గం ద్వారా డిజిటల్ స్కై ప్లాట్‌ఫామ్‌లో వారి డ్రోన్ కు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను రూపొందించవచ్చు.
19. డ్రోన్‌ల బదిలీ మరియు రిజిస్ట్రేషన్ కోసం సులభమైన ప్రక్రియ అమలులోకి వస్తుంది.
20. వినియోగదారుల స్వీయ పర్యవేక్షణ కోసం డిజిటల్ స్కై ప్లాట్‌ఫాంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, శిక్షణా విధానం కార్యక్రమాన్ని డీజీసీఏ నిర్ణయిస్తుంది. సూచించిన విధానాల నుంచి గణనీయమైన మార్పులు ఉంటే తప్ప ఆమోదాలను పొందవలసిన అవసరం ఉండదు.
21. డ్రోన్ నిబంధనల ప్రకారం విధించే గరిష్ట జరిమానాను లక్ష రూపాయలుగా నిర్ణయించారు. అయితే, ఇతర చట్టాల ఉల్లంఘన కు సంబంధించి జరిమానాలకు ఇది వర్తించదు.
22. సరకు రవాణా కోసం డ్రోన్ కారిడార్లు అభివృద్ధి చేయబడతాయి.
23. వ్యాపార-స్నేహపూర్వక నియంత్రణ పాలనను సులభతరం చేయడానికి డ్రోన్ ప్రమోషన్ కౌన్సిల్ ఏర్పాటవుతుంది.

గోదావరి నది ఉగ్రరూపం

న్యూఢిల్లీ, జులై 15:తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. పలు జిల్లాల్లో వాగులు వంకలు ఉరకలేస్తున్నాయి. దీంతో ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే మూసీ నది పూర్తిగా నిండిపోవడంతో ఏడు గేట్లు ఎత్తివేశారు. ఇక, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టులోకి 1,83,883 క్యూసెక్కుల నీరు వస్తోంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా, ప్రస్తుతం 1082.70 అడుగుల నీటిమట్టం ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు. ప్రస్తుతం 60 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

మరోవైపు రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి నది ప్రవాహం ఉగ్రరూపం దాలుస్తోంది. గోదావరి పరవళ్లు తొక్కుతుండటంతో.. కందకుర్తి త్రివేణి సంగమం వద్ద నీటి ప్రవాహం పెరిగింది. గోదావరి నదిలో గల పురాతన శివాలయం నీట మునిగిపోయింది.

హైదరాబాద్ లో భారీ వర్షాలు కురవడంతో

హిమాయత్ సాగర్ నిండు కుండలా మారింది. హిమాయత్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువ కావడంతో ఏ క్షణంలోనైనా సాగర్ క్రస్ట్ గేట్ల ఎత్తే అవకాశం ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1763 అడుగులు కాగా ప్రస్తుతం 1760.50 అడుగులు ఉంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

బ్రిటీష్ కాలం నాటి చట్టం అవసరమా?

న్యూఢిల్లీ, జులై 15:దేశద్రోహం కేసులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బ్రిటీష్ కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత దేశద్రోహ చట్టం అవసరమా అని ప్రశ్నించింది. దేశద్రోహ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. స్వాతంత్ర్య పోరాటాన్ని అణిచివేసేందుకు దేశద్రోహ చట్టాన్ని బ్రిటిషర్లు వాడినట్లు కోర్టు పేర్కొంది. మహాత్మా గాంధీ, బాల్ గంగాధర్ తిలక్ లాంటి వారిపై ఆ కేసులను పెట్టారని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. దేశద్రోహ చట్టాన్ని బ్రిటన్ నుంచి తెచ్చుకున్న వలస చట్టంగా ధర్మాసనం పేర్కొంది. రాజద్రోహం సెక్షన్ 124ఏ తొలగింపునకు కేంద్రం ఆలోచించాలని సూచించింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత ఇలాంటి చట్టం అవసరమా అని కోర్టు ప్రశ్నించింది. దేశద్రోహచట్టం దుర్వినియోగం గురించి కేంద్రం ఎందుకు ఆలోచించట్లేదన్న జస్టిస్ ఎన్వీ రమణ ధర్మాసనం నిలదీసింది. పేకాట ఆడేవారిపైనా రాజద్రోహం కేసులు పెడుతున్నారని పేర్కొంది. బెయిల్ రాకుండా కక్ష సాధింపు చర్యలకు ఈ చట్టాన్ని ఉపయోగిస్తున్నారని మండిపడ్డింది.

'జేఎస్‌డబ్ల్యూ సిమెంట్'లో వాటాను 'సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్ లిమిటెడ్' కొనుగోలు చేయడానికి అంగీకారం

న్యూఢిల్లీ, జులై 15:'జేఎస్‌డబ్ల్యూ సిమెంట్'లో (లక్షిత సంస్థ) వాటాను 'సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్ లిమిటెడ్' (కొనుగోలు సంస్థ) కొనుగోలు చేయడానికి సంబంధించి, 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా' (సీసీఐ) గ్రీన్ ఛానెల్ ద్వారా నోటీసు అందుకుంది. ఈ ఒప్పందానికి సూత్రప్రాయ అంగీకారం తెలిపింది.

కొనుగోలు సంస్థ, దాని అంతిమ నియంత్రణ సంస్థ అయిన 'సినర్జీ మెటల్స్ అండ్ మైనింగ్ ఫండ్ ఐ ఎల్‌పీ'(సినర్జీ ఫండ్)కు పెట్టుబడి నిధి సంస్థ. 'సినర్జీ ఫండ్' ప్రపంచ దేశాల్లోని పరిశ్రమలు, లోహాలు, విద్యుత్ రంగాల్లో పెట్టుబడులు పెడుతుంది.

లక్షిత సంస్థ, భారతదేశంలో ఏర్పాటైన లిస్ట్ కాని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. ఇది జేఎస్‌డబ్ల్యూ గ్రూపు సంస్థ. (ఎ) సిమెంట్, క్లింకర్, గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్-ఫర్నేస్ స్లాగ్, స్లాగ్ శాండ్, సంబంధిత ఉత్పత్తుల తయారీ, వ్యాపారం (బి) సిమెంటు ఉత్పత్తి కోసం ముడి పదార్

కరవు భత్యంలో, డియర్‌నెస్ రిలీఫ్‌లో పెంపుదలకు ఆమోదం

న్యూఢిల్లీ, జులై 15:కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కు ఇచ్చే కరవు భత్యాన్ని, పింఛన్ దారుల కు ఇచ్చే డియర్‌నెస్ రిలీఫ్ ను 2021 జులై 1వ తేదీ నుంచి పెంచి 28 శాతం చేసేందుకు మాన్య ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న గల మంత్రివర్గ సంఘం ఈ రోజు న సమావేశమై ఆమోదాన్ని తెలిపింది. ఇది మూల వేతనం/పింఛన్ లో ఇప్పుడు ఉన్న 17 శాతం రేటు లో 11 శాతం వృద్ధి ని సూచిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కు ఇచ్చేటటువంటి కరవు భత్యం (డిఎ), అలాగే పింఛన్ దారుల కు ఇచ్చేటటువంటి డియర్ నెస్ రిలీఫ్ (డిఆర్) ల మూడు అదనపు కిస్తుల ను కోవిడ్-19 మహమ్మారి వల్ల ఉత్పన్నమైన మునుపు కని విని ఎరుగనటువంటి స్థితి ని దృష్టి లో పెట్టుకొని నిలుపుదల చేయడం జరిగింది; ఈ మూడు అదనపు కిస్తు లు వరుస గా 2020 జనవరి 1 నుంచి, 2020 జులై 1 నుంచి మరియు 2021 జనవరి 1 నుంచి చెల్లించవలసి ఉంది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కు ఇచ్చే డియర్ నెస్ అలవెన్సు ను, అలాగే పింఛన్ దారుల కు ఇచ్చే డియర్ నెస్ రిలీఫ్ ను 2021 జులై 1వ తేదీ నుంచి అమలు లోకి వచ్చే విధం గా 28 శాతం చేయాలి అని ప్రభుత్వం ప్రస్తుతం నిర్ణయించింది. ఇది మూల వేతనం/ పింఛన్ లో 17 శాతం గా ఇప్పుడు ఉన్న రేటు లో 11 శాతం పెరుగుదల ను సూచిస్తోంది. ఈ వృద్ధి 2020 జనవరి 1వ తేదీ, 2020 జులై 1వ తేదీ మరియు 2021 జనవరి 1వ తేదీ లకు ఇవ్వవలసి ఉన్నటువంటి అదనపు కిస్తుల ను కూడా ప్రతిబింబిస్తోంది. 2020 జనవరి 1 మొదలుకొని 2021 జూన్ 30 మధ్య కాలానికి గాను కరవు భత్యం / డియర్ నెస్ రిలీఫ్ యొక్క రేటు 17 శాతం వద్దే యథాపూర్వకం గా ఉంటుంది.

కేంద్రీయ జాబితా లోని ఇతర వెనుకబడిన తరగతులలో ఉప- వర్గీకరణ అంశాన్ని పరిశీలించడం కోసం రాజ్యాంగ 340వ అధికరణం

న్యూఢిల్లీ, జులై 15:కేంద్రీయ జాబితా లోని ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి స్) లో ఉప- వర్గీకరణ అంశాన్ని పరిశీలించడం కోసం రాజ్యాంగం 340వ అధికరణం ప్రకారం ఏర్పాటు చేసిన సంఘం పదవీకాలాన్ని ఆరు నెలల పాటు అంటే 2021 జులై 31 ని మించి 2022 జనవరి 31 వరకు పొడిగించేందుకు మాన్య ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. ఈ సంఘం పదవీకాలాన్ని పొడిగించడం ఇప్పటికీ ఇది పదకొండో సారి.

పరిశీలన పరం గా చూసినప్పుడు ప్రతిపాదిత పదవీ కాలం విస్తరణ కు తోడు ఉల్లేఖన నిబంధనల లో అదనం గా చేర్చిన అంశం ఈ "సంఘాని కి" వివిధ వర్గాల కు సంప్రదించిన అనంతరం ఒబిసి ల ఉప- వర్గీకరణ అంశం పై ఒక సంపూర్ణ నివేదిక ను సమర్పించేందుకు వీలు ను కల్పిస్తాయి.

"సంఘం" పదవీ కాలాన్ని 2021 జులై 31వ తేదీ దాటిన తరువాత 6 నెలల పాటు, 2022 జనవరి 31 వరకు పొడిగించడాని కి సంబంధించిన ఉత్తర్వు ను రాష్ట్రపతి ఆమోదం లభించిన అనంతరం అధికారికం గా ప్రకటించడం జరుగుతుంది.

ఆరోగ్యం- వైద్యం రంగంలో సహకారంపై భారతదేశానికి, కింగ్ డమ్ ఆఫ్ డెన్ మార్క్‌కు మధ్య అవగాహన పూర్వక ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 15:ఆరోగ్యం- వైద్యం రంగం లో సహకారం అనే అంశం పై భారత గణతంత్ర ప్రభుత్వం లోని ఆరోగ్యం- కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ కు, కింగ్ డమ్ ఆఫ్ డెన్ మార్క్ కు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ కు మధ్య అవగాహన పూర్వక ఒప్పంద పత్రాని కి (ఎమ్ఒయు) ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది.

ఈ ద్వైపాక్షిక అవగాహన పూర్వక ఒప్పందం ఆరోగ్య రంగం లో సంయుక్త కార్యక్రమాలు, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి మాధ్యమం ద్వారా భారత గణతంత్రాని కి చెందిన ఆరోగ్యం- కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కు, కింగ్ డమ్ ఆఫ్ డెన్ మార్క్ కు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ కు మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ ఒప్పందం భారతదేశాని కి, డెన్ మార్క్ కు మధ్య గల ద్వైపాక్షిక సంబంధాల ను పటిష్టం చేస్తుంది.

ఈ ద్వైపాక్షిక అవగాహన పూర్వక ఒప్పందం ఆరోగ్య రంగం లో పరిశోధనల వికాసం మాధ్యమం ద్వారా భారత గణతంత్రాని కి చెందిన ఆరోగ్యం- కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కు, కింగ్ డమ్ ఆఫ్ డెన్ మార్క్ కు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ కు మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. దీని తో ఉభయ దేశాల లోను ప్రజల సార్వజనిక ఆరోగ్య స్థితి ని మెరుగు పరచడానికి మార్గం సుగమం అవుతుంది.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

జోగులాంబ గద్వాల, జులై 15: : ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రామేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మనం నాటే మొక్కలు భావితరాలకు ఆక్సిజన్ అందిస్తాయని అని చెప్పారు. అనంతరం ధరూర్ మండలం జూరాల ప్రాజెక్టు దగ్గర క్లస్టర్ గేట్ల మరమ్మతులకు ప్రభుత్వం పన్నెండున్నర కోట్లు విడుదల చేయగా ఎమ్మెల్యే సీఎం ఓఎస్డీ ఈఎన్‌సీ పెంటారెడ్డితో కలిసి మరమ్మతు పనులు ప్రారంభించారు. ప్రాజెక్టు ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఎవరు కూడా గేట్ల మరమ్మతులను పట్టించుకోలేదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడుదల చేసి గేట్ల మరమ్మతు చేయిస్తుందని అని చెప్పారు.కార్యక్రమంలో పురపాలక చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపీపీ విజయ్ కుమార్, మార్కెటింగ్ ఏడీ పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో కొత్తగా 2,526 కరోనా కేసులు

అమరావతి, జులై 15:ఏపీలో కొత్తగా 2,526 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో 19,32,105కి కరోనా కేసులు చేరాయి. గడిచిన 24 గంటల్లో కరోనాతో 24 మంది మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో 13,081 మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఏపీలో 25,526 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు కరోనా నుంచి కోలుకుని 18,93,498 మంది రికవరీ అయ్యారు. ఏపీలో 24 గంటల్లో 2,933 మంది రికవరీ అయ్యారు. కొత్తగా ప్రకాశం జిల్లాలో కరోనాతో ఆరుగురు మృతి చెందారు. కృష్ణా జిల్లాలో ఐదుగురు, చిత్తూరు జిల్లాలో నలుగురు చొప్పున మృతి చెందారు. గుంటూరు, నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృతి చెందారు. అనంతపురం, తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో ఒకరు చొప్పున మృతి చెందారు.

రేవంత్ ప్లాన్ బెడిసికొట్టిందా?

హైదరాబాద్ , జులై 15:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడు మీద ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో తన మార్క్ చూపించే ప్రయత్నం చేస్తూ పార్టీపై పట్టు సాధిస్తున్నారు. చిన్న లీడర్ల నుంచి పెద్ద స్థాయి నేతల వరకు అందరినీ కలుపుకుని వెళ్తున్నారు. తనపై అసంతృప్తి ఉన్న నాయకులను బుజ్జగించడంలో విజయం సాధించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న రేవంత్.. అందుకు అనుగుణంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీల్లో చేరిన వారిని తిరిగి సొంత గూటికి చేర్చే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, వర్గపోరు లాంటివి ఉండేది. కానీ ఇప్పుడు వాటికి రేవంత్ చెక్ పెట్టారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ను రెండు వారాల క్రితం నియామకం అయిన తర్వాత కొందరు సీనియర్లు అసంతృప్తికి గురైనా.. ఇప్పుడు ఆ వాతావరణం కనిపించడం లేదు. రేవంత్ స్ట్రాటజీతో అంతా సైలెంట్ అయ్యారు. రేవంత్ కు పీసీసీ పదవి ఇస్తే కాంగ్రెస్ లో చేరుదామని చాలా మంది నేతులు ఎదురుచూశారు. దీంతో ఇప్పుడు వారు రేవంత్ వెంట నడుస్తున్నారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు డీఎస్ తనయుడు సంజయ్ సహా టీఆర్ఎస్, బీజేపీలో చేరిన కొందరు ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొందరు కూడా హస్తం నీడలోకి వచ్చేందుకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

అయితే, పెద్దపల్లి మాజీ ఎంపీ వివేక్ విషయంలో మాత్రం రేవంత్ ప్లాన్ బెడిసికొట్టిందని టాక్ వినిపిస్తోంది. బీజేపీ నేత వివేక్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని, రేవంత్ తో రహస్యంగా చర్చలు జరిపారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. అయితే, ఆ వార్తలన్నీ అవాస్తవాలని వివేక్ అనుచరులు కొట్టిపారేశారు. వివేక్ బీజేపీని వీడే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. మాజీ మంత్రి ఈటలను బీజేపీలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించిన వివేక్.. కాంగ్రెస్ పార్టీ ఎలా చేరుతారా? వివేక్ అనుచరులు ఎదురు ప్రశ్నిస్తున్నారు.

అయితే, ఇదంతా పీసీసీ చీఫ్ రేవంత్ వ్యూహంలో భాగమనే ప్రచారం జరుగుతోంది. కావాలనే ఇలా ఫేక్ న్యూస్ ప్రచారం చేశారని వివేక్ అనుచరులు ఆరోపిస్తున్నారు. వివేక్ పార్టీ మారుతున్నారనే ప్రచారం లీక్ అయితే, తన అనుచరుల నుంచి ఒత్తిడి పెరిగి బీజేపీని వీడుతారని రేవంత్ ప్లాన్ చేశారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయంలో రేవంత్ స్ట్రాటజీ బెడిసికొట్టిందనే అంటున్నారు. మరోవైపు వివేక్ పార్టీ మారుతున్నారనే ప్రచారంతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇది టీఆర్ఎస్ పార్టీ పనే అని ఆరోపిస్తున్నారు. టీఆర్ఎస్ సోషల్ మీడియా టీం కావాలనే ఇలాంటి అసత్య ప్రచారం చేసి.. కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శులు చేస్తున్నారు. రేవంత్ నాయకత్వం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, చాలా మంది ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అంటున్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ స్ట్రాటజీ ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి.

ఏపుగా పెరిగే మొక్కలను విద్యుత్ లైన్ల కింద నాటొద్దు

మహబూబ్‌నగర్, జులై 15:ఏపుగా పెరిగే మొక్కలను విద్యుత్ లైన్ల కింద నాటొద్దని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గురువారం ఆయన మున్సిపల్ పరిధిలోని నర్సంపేట బైపాస్ రోడ్డులో అవెన్యూ ప్లాంటేషన్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా నర్సంపేట రోడ్డులోని డీఆర్‌సీ కేంద్రం వద్ద అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టేందుకు సిమెంటు రోడ్డు బ్లాస్టింగ్ పనులను రోడ్లు భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ ముఖ ద్వారాలను అందంగా తీర్చిదిద్దేందుకు అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. విద్యుత్ వైర్ల కింద ఎత్తుగా ఎదిగే మొక్కలను నాటరాదని అధికారులకు సూచించారు. అనంతరం కురవి మండల కేంద్రానికి సందర్శించి బోదకాలు వ్యాధి మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రోడ్లు, భవనాల ఇంజినీరింగ్ అధికారులు ఈఈ తానేశ్వర్, డీఈ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు, కురవి ఎంపీడీవో ధన్ సింగ్, వైద్యాధికారి శ్వేత మున్సిపల్ ఏఈ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో కమల్‌నాథ్ !

న్యూఢిల్లీ, జులై 15:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్.. ఆ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇవాళ ఢిల్లీలో సోనియాను కమల్‌నాథ్ కలిశారు. ఈ నేపథ్యంలో కొన్ని రూమార్స్ వ్యాపిస్తున్నాయి. కాబోయే కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్ అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో మార్పుల అంశం గురించి సోనియా, కమల్‌నాథ్ ఇద్దరూ చర్చిస్తున్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో కమల్‌నాథ్ ఉన్నట్లు తెలుస్తోంది. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల తర్వాత కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం పార్టీ ఎన్నికలు జరుగుతాయని చెబుతున్నారు.

గాంధీ కుటుంబానికి కమల్‌నాథ్ అత్యంత సన్నిహితుడు. మాజీ కేంద్ర మంత్రి కూడా. 9 సార్లు ఆయన పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. 1980లో తొలిసారి ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలో చాన్నాళ్ల నుంచి లుకలుకలు బయటపడుతున్నాయి. నాయకత్వం విషయంలో విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా సోనియా కొనసాగుతున్నా.. కొందరు సీనియర్లలో అసహనం రగులుతున్న విషయం తెలిసిందే.

2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. రాహుల్ అధ్యక్ష పదవిని వదులుకున్నారు. ఆ క్షణం నుంచి పార్టీలో రెబల్ గ్యాంగ్ తయారైంది. గత ఏడాది ఆగస్టు 23వ తేదీన సోనియాకు కొందరు నేతలు లెటర్ కూడా రాశారు. కానీ అధ్యక్షుడిని తేల్చకపోవడంతో.. సోనియానే ఆ హోదాలో కొనసాగుతున్నారు.

సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వికారాబాద్, జులై 15: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మర్పల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల పెండ్లికు కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లలిత, జడ్పీటీసీ మధుకర్, తాసీల్దార్ తులసీ రామ్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సొహెల్ తదితరులు పాల్గొన్నారు.

కోట్లు సంపాదించా.. ఇంటి అద్దె కట్టలేనా.. ఎమోషనల్ అయిన ఆర్.నారాయణమూర్తి

హైదరాబాద్ , జులై 15:తెలుగు ఇండస్ట్రీలో పీపుల్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. దాదాపు 40 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నాడు ఈయన. తనదైన శైలిలో సినిమాలు చేస్తూ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నాడు నారాయణ మూర్తి.

సినిమా ఇండస్ట్రీలో కూడా ఆయనకు చాలా మంది అభిమానులు ఉన్నారు. ఇలాంటి విప్లవ హీరో మీద ఈ మధ్య సోషల్ మీడియాలో కొన్ని వార్తలు బాగా హల్ చల్ చేశాయి. ఈయన కనీసం ఇంటి అద్దె కట్టుకోలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని ప్రజా గాయకుడు గద్దర్ ఒక సమావేశంలో తెలిపారు.

గద్దర్ వ్యాఖ్యలు కాస్త వైరల్ అయ్యాయి.

ఇన్ని సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో ఉన్న ఆర్.నారాయణమూర్తికి ఇలాంటి పరిస్థితి వచ్చిందా అంటూ అభిమానులు చాలా బాధ పడ్డారు. దీనిపై ఇప్పుడు ఆయన స్పందించాడు. తనపై తప్పుడు వార్తలు ప్రచురించారని.. తాను ఆర్థిక ఇబ్బందుల్లో లేనని స్పష్టం చేశాడు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న కథనాలను ఖండించాడు పీపుల్స్ స్టార్ ఆర్ . నారాయణమూర్తి. ఇంటి అద్దె కట్టలేని స్థితిలో ఉన్నాడంటూ గద్దర్ చెప్పిన మాటలను వక్రీకరించారని నారాయణమూర్తి ఆవేదన చెందాడు. పల్లెటూరి వాతావరణంలో గడపడం ఇష్టం కాబట్టే సిటికి దూరంగా ఉంటున్నానని క్లారిటీ ఇచ్చాడు నారాయణ మూర్తి. ఆటోలో రాకపోకలకే నెలకు రూ.30 వేలు ఖర్చవుతాయి.. అలాంటిది ఇంటి అద్దె కట్టుకోలేనా అంటూ ప్రశ్నించాడు.

సోషల్ మీడియాలో అవాస్తవాలు రాయడం నా మనసుకు బాధ కలిగించింది అంటూ చెప్పుకొచ్చాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఆర్థిక సహాయం చేస్తామంటే కన్నీళ్లు వస్తున్నాయి అంటూ ఎమోషనల్ అయ్యాడు నారాయణమూర్తి. 40 ఏళ్ల కెరీర్‌లో తాను కోట్లు సంపాదించానని.. తన వరకు సరిపడ దాచుకున్నానని.. మిగతాది సేవా కార్యక్రమాలకు ఇచ్చానని క్లారిటీ ఇచ్చాడు. నిజానిజాలు తెలుసుకోకుండా తనపై రాసిన అవాస్తవాలు చదివి చాలా బాధ పడ్డట్టు తెలిపాడు నారాయణ మూర్తి.

ఉక్కు తయారీకి ఉపయోగించే కోకింగ్ కోల్ కు సంబంధించి పరస్పర సహకారం

న్యూఢిల్లీ, జులై 15:ఉక్కు తయారీ కి ఉపయోగించే కోకింగ్ కోల్ కు సంబంధించి పరస్పర సహకారం అనే అంశం పై భారత గణతంత్రాని కి చెందిన ఉక్కు మంత్రిత్వ శాఖ కు, రష్యన్ ఫెడరేషన్ కు చెందిన శక్తి మంత్రిత్వ శాఖ కు మధ్య అవగాహనపూర్వక ఒప్పంద పత్రాని కి (ఎంఒయు) ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది.

ఈ ఎమ్ఒయు తో యావత్తు ఉక్కు రంగాని కి ఇన్ పుట్ కాస్ట్ తగ్గి, ప్రయోజనం కలుగనుంది. దీని తో దేశం లో ఉక్కు ఉత్పాదక వ్యయం దిగివస్తుంది; అంతేకాదు, సమానమైన అవకాశాల కు, ఈ పరిశ్రమ లో అన్ని వర్గాల ను కలుపుకొని పోయేందుకు ప్రోత్సాహం కూడా లభించనుంది.

భారతదేశాని కి, రష్యా కు మధ్య కోకింగ్ కోల్ రంగం లో సహకారాని కి గాను ఈ ఎమ్ఒయు ఒక సంస్థాగత వ్యవస్థ ను ఏర్పాటు చేయగలుగుతుంది.

ఈ అవగాహనపూర్వక ఒప్పందం (ఎమ్ఒయు) ఉద్దేశాల లో ఉక్కు రంగం లో భారత ప్రభుత్వాని కి, రష్యా ప్రభుత్వాని కి మధ్య గల సహకారాన్ని పటిష్ట పరచడం అనేది ఒక ఉద్దేశం గా ఉంది. సహకారాన్ని పెంచాలనే కార్యక్రమాలు కోకింగ్ కోల్ తాలూకు వనరుల ను వివిధీకరించాలనే ధ్యేయం తో కూడినవి.

రేపు చలో రాజ్‌భవన్‌కి కాంగ్రెస్ పిలుపు

న్యూఢిల్లీ, జులై 15:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రత్యేక్ష పోరుకు సిద్ధమైయ్యారు. పెట్రోల్ ధరల పెంపునకు నిరసనగా హైదరాబాద్?లో రేపు చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ధర్నా చౌక్ నుంచి చలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉంటుందని టీ.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులంతా తరలిరావాలి రేవంత్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణుల్ని అడ్డుకుంటే పోలీస్‌స్టేషన్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. పోలీసులు అడ్డుకోవడం, కేసులు పెట్టడం నిత్యకృత్యమైందని మండిపడ్డారు. ధరల పెరుగుదలపై పార్లమెంటులో కేంద్రాన్ని ఎండగడతామన్నారు. పెట్రోల్, డీజిల్ పై పన్ను విధిస్తూ.. పేదల నడ్డి విరుస్తున్నారని రేవంత్ మండిపడ్డారు.

మరోవైపు చలో రాజ్‌భవన్‌కు ఇప్పటివరకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. కాంగ్రెస్ నేతలు పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరిస్తూ.. పోలీసులు లిఖిత పూర్వక సమాచారం ఇచ్చారు. శాంతి భద్రతల కారణంగా అనుమతివ్వలేమని పోలీసులు తెలిపారు.

వరద నీటిలో చిక్కుకున్న ఎమ్మెల్యే కారు



హైదరాబాద్ , జులై 15:హైదరాబాద్ లో వరద కష్టాలు సామాన్యులతోపాటు ప్రజాప్రతినిధులను కూడా ఇబ్బంది పడుతున్నాయి. గత రెండు రోజులుగా భాగ్యనగరంలో కుండపోతగా వర్షం కురుస్తోంది. నిన్న రాత్రి నుంచి ఏకధాటిగా కురిసిన భారీ వర్షంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. వర్షాలకు ఎల్బీనగర్‌లోని గడ్డి అన్నారంలో వరద ఉధృతి నెలకొంది. పలు కాలనీల్లో ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గురువారం ఉదయం వరద ముంపుకు గురైన కాలనీలలో పర్యటించారు. హస్తినాపురం కాలనీకి వచ్చేసరికి ఆయన కారు వరద నీటిలో చిక్కుకుంది. ఎంత ప్రయత్నించినా కారు ముందుకు కదలలేదు. సెక్యూరిటీతో పాటు కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా కారును తోశారు. దీంతో ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం అతికష్టం మీద వరదలో చిక్కుకున్న కారు బయటకొచ్చింది.

టీకాల కొరత : కేంద్రంపై శివసేన ఎంపీ ఫైర్

న్యూఢిల్లీ, జులై 15: దేశంలో టీకాల కొరతపై నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే సర్కార్ లక్ష్యంగా శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు గుప్పించారు. రోజువారీ ఇచ్చే టీకా డోసుల సంఖ్య ఎందుకు తగ్గిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రాల వద్ద 1.35 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఉన్నాయని వ్యాక్సిన్ల కొరత లేదని చెబుతున్న కేంద్ర మంత్రి మరి రోజువారీ ప్రజలకు అందించే వ్యాక్సిన్ డోసుల సంఖ్య ఎందుకు తగ్గిందో తెలపాలని ఆమె నిలదీశారు.

ఇక ట్విటర్ పారదర్శక నివేదికపైనా ఆమె మోదీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సమాచారాన్ని కోరే అభ్యర్థనల్లో 25 శాతం భారత్ నుంచే ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. గత ఏడాది జులై-డిసెంబర్ మధ్య ఈ అభ్యర్థనలు 258 శాతం ఎగబాకాయని చెప్పారు. అధికార బలంతో అసమ్మతిని అణిచివేసేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని ప్రియాంక చతుర్వేది దుయ్యబట్టారు.

పదో తరగతి స్లిప్ టెస్ట్ కు 70శాతం వెయిటేజీ

ఏపీలో పదో తరగతి మార్కుల కేటాయింపులో ఫార్మెటివ్ రాత పరీక్షకు 70శాతం వెయిటేజీ ఇవ్వాలని ఛాయరతన్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీ నిర్ణయించింది. 50 మార్కులకు పెట్టిన ఫార్మెటివ్ పరీక్షలో.. రాత పరీక్షకు 20 మార్కులు, ప్రాజెక్టులకు 10, నోటుపుస్తకాల రాతకు 10, తరగతిలో పిల్లల భాగస్వామ్యానికి 10 మార్కులు ఇచ్చారు. ప్రస్తుతం మార్కులు ఇచ్చేందుకు రాత పరీక్షకు 70శాతం, ఇతర మార్కుల్లో 30శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఈ ఏడాది రెండు ఫార్మెటివ్ పరీక్షలు నిర్వహించారు.

పదవ తరగతి మార్కుల లెక్కింపును ఈ విధంగా చేయనున్నారు.. ఫార్మెటివ్ పరీక్ష మొత్తం 50 మార్కులు. దీనిలో రాత పరీక్షను 70శాతం అంటే 20 మార్కులను 35కు తీసుకువస్తారు. మిగతా 30 మార్కులను 30శాతం వెయిటేజీతో 15మార్కులకు కుదిస్తారు.

ఒక విద్యార్థికి రాత పరీక్షలో 20 మార్కులకుగాను 18 వచ్చాయనుకుంటే 35 మార్కులకు పెంచడం(18x35/20)తో 31.5 మార్కులకు చేరతాయి.

మిగతా 30 మార్కులను 15కు కుదిస్తారు. అంటే.. విద్యార్థికి 30మార్కులకుగాను 27 వస్తే వెయిటేజీ ప్రకారం(15x27/30) 13.5గా తీసుకుంటారు.

మొత్తం కలిపి ఫార్మెటివ్‌లో 45 మార్కులు వచ్చినట్లు పరిగణిస్తారు.

ఇలాగే మరో ఫార్మెటివ్‌నూ లెక్కిస్తారు. రెండింటిలో వచ్చిన మార్కులను కలిపి సబ్జెక్టు గ్రేడ్ ప్రకటిస్తారు.

అన్ని మార్కుల కలిపి మొత్తం గ్రేడ్ ఇస్తారు.

ఇది కూడా చదవండి:డెల్టా వేరియంట్ కేసులు పెరగవచ్చు

ప్రజలకు ఉపయోగకరమైన ఏ సహాయాన్నైనా కార్పొరేట్ సంస్థలనుండి స్వాగతిస్తాం: కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, జులై 15: (నేటినిజం ప్రతినిధి): ప్రజలకు ఉపయోగకరమైన ఈ సాయాన్నైనా కార్పొరేట్ సంస్థల నుండి స్వాగతిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ అన్నారు .

టెమెనోస్ కంపెనీ వారు విరాళంగా గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి రూ .10 లక్షల విలువైన కరోనాసంబంధించిన వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆస్పత్రి అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెమెనో స్ కంపనీ వారు సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని, విరాళం అందించిన సంస్థను సిబ్బందిని కలెక్టర్ అభినందించారు .

ఈ వితరణ కార్యక్రమాన్ని టిఎఫ్ఎంసి కోవిడ్ రిలీఫ్ సపోర్ట్ చొరవల్లో భాగంగా చేపట్టినట్లు టిఎఫ్ఎంసి అధ్యక్షుడు సత్యనారాయణ మాధాల తెలిపారు. ఇతర సంస్థల సహకారంతో, ఈ విరాళాలను గ్రామీణ ప్రాంతాల్లోని ఇతర ఆసుపత్రులకు విస్తరించాలని మేము కోరుకుంటున్నాము. టిఎఫ్ఎంసి కూడా సిరిసిల్లా జిల్లాలో కొన్ని గ్రామాలను దత్తత తీసుకోవాలనుకుంటుంది మరియు రాబోయే సంవత్సరాల్లో చేనేత కుటుంబాలను పాండమిక్ సమయంలో ఎక్కువగా ప్రభావితం చేస్తున్నందున వారికి మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు సేతురాజ్ రాజారామ్, సీనియర్ డైరెక్టర్ ఫెసిలిటీస్ పూజిత టి ఎఫ్ ఎమ్ సీ అధ్యక్షుడు కొండపాక సత్యనారాయణ మాధాలా, డై చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్, ఐటి ఇసి డి పార్ట్మెంట్, శ్రీనివాసరావు తండా, జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, కోవింద్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆఫీసర్ డాక్టర్ మీనాక్షి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రసమయికి శుభాకాంక్షలు తెలిపిన ఏనుగు మనోహర్

రాజన్న సిరిసిల్ల, జులై 15: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా మూడోసారి నియమితులైన మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కండువాతో సన్మానించి , ప్రసాదాన్ని అందజేశారు .

కొవిడ్-19 వ్యాక్సిన్‌ను ప్రజలకు చేరువ చేయనున్న ట్రైన్ టెక్నాలజీస్‌కు చెందిన థర్మో కింగ్

న్యూఢిల్లీ, జులై 15:అంతర్జాతీయ వాతావరణ ఆవిష్కర్త ట్రైన్ టెక్నాలజీస్ సంస్థకు చెందిన థర్మో కింగ్ ఎండ్-టూ-ఎండ్ రిఫ్రిజిరేటెడ్ రవాణా, స్టోరేజ్ పరిష్కారాల ద్వారా భారత్‌లో కొవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రక్రియను బలోపేతం చేయనుంది. కోల్డ్‌రష్ లాజిస్టిక్స్, స్నోమ్యాన్ లాజిస్టిక్స్, కోల్డ్‌మ్యాన్ లాజిస్టిక్స్, గీతీ క్యారియర్స్, అల్గోర్ సప్లై చైన్ సొల్యూషన్స్, రీమా ట్రాన్స్‌పోర్ట్ వంటి దేశంలోని ప్రముఖ లాజిస్టిక్ కంపెనీలు ప్రాణ రక్షణ వ్యాక్సిన్‌ను వ్యాక్సిన్ కేంద్రాలకు తరలించేందుకు థర్మోకింగ్ రిఫ్రిజిరేషన్ యూనిట్లను ఉపయోగిస్తున్నాయి. కొవిడ్-19 రెండో దశతో భారతదేశం తీవ్రంగా అతలాకుతలమైంది. ఇప్పుడు డెల్టా రకంతో మూడో వేవ్ వస్తుందనే నిపుణుల అంచనాల మధ్య దేశమంతా మహమ్మారి ముప్పును ఎదుర్కోంటోంది. ప్రజలకు అందేంత వరకు వ్యాక్సిన్లు సురక్షితంగా, స్థిరంగా ఉండాలి. ఈ క్రమంలో థర్మో కింగ్ కీలక పాత్ర పోషిస్తోంది. "దేశంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్నవి సహా రానున్న మోడెర్నా, ఫైజర్, బయోఎన్‌టెక్ వంటి వ్యాక్సిన్ల అత్యవసర వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని, అవి విమానం, సముద్రం, రోడ్డు లేదా రైలు మార్గంలో ఎలా తరలించినా ఉష్ణోగ్రతతో స్పందించే వ్యాక్సిన్ కోసం కోల్డ్ చైన్‌ను విచ్ఛినం చేసే స్థితిలో భారత్ లేదు" అంటారు ట్రైన్ టెక్నాలజీస్ హెచ్‌వీఏసీ ట్రాన్స్‌ఫోర్టు, ఇండియా ఉ సార్క్ దేశాల అధిపతి కిశోర్ పాటిల్. "అలా జరిగినట్టు అయితే ఎంతో విలువైన, ప్రాణ రక్షణ వ్యాక్సిన్ లోడ్‌కు నష్టం భారతదేశంలో ఇంకా వ్యాక్సిన్ వేసుకొని అనేక మందికి అది దక్కకుండా పోతుంది." థర్మో కింగ్ రిఫ్రిజిరేషన్ యూనిట్లు సరైన ఉష్ణోగ్రత అంటే 25 నుంచి 70 సెల్సియస్ వరకు ఎక్కువ సేపు నిలిపి ఉంచుతాయి. వ్యాక్సిన్ డిగ్రేడేషన్ ముప్పు తగ్గించడంలో అది సాయపడటమే కాదు రవాణాలోని ప్రతీ దశలోనూ వ్యాక్సిన్‌ను సురక్షితంగా, స్థిరంగా ఉంచుతుంది. వ్యాక్సిన్ కొరతను నివారించడం"విశాలమైన, వైవిధ్యభరితమైన భారతదేశంలో జనసాంద్రత అధికంగా ఉండే నగరాల నుంచి సుదూరాన ఉండే పల్లెల వరకు వ్యాక్సిన్ కొరత లేకుండా చూడటంలో మా కోల్డ్ చైన్ పరిష్కారం చూపుతూ సాయపడుతుంది" అంటారు కిశోర్. కొవిషీల్డ్, కొవాక్సిన్, స్పుత్నిక్ వ్యాక్సిన్లను ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా, చండీగఢ్ సహా మారుమూల ప్రాంతాలకు నిరంతరాయంగా, సురక్షితంగా రవాణా చేసేందుకు థర్మో కింగ్ సంపూర్ణ సహకారాన్ని అందిస్తోంది. అలాగే భారతదేశం కోసం ఆమోదం పొంది వస్తున్న ఫైజర్, బయోఎన్‌టెక్‌కు చెందిన అల్ట్రా-లో ?టెంపరేచర్ అవసరాల కలిగిన కొత్త వ్యాక్సిన్లకు కావాల్సిన చేయూత అందించేందుకు కంపెనీ సిద్ధంగా ఉంది. థర్మో కింగ్‌కు చెందిన సూపర్ ఫ్రీజర్లు -70 సెంటిగ్రేడ్ వరకు అల్ట్రా-లో-సెట్ పాయింట్ వరకు సహకరించగలగడమే కాదు సంప్రదాయ రీచ్-ఇన్ ఫ్రీజర్లతో పోల్చితే 60 రెట్లు ఎక్కువ డోసులను నిల్వ చేయగలవు. ఈ పరిష్కారాలు డ్రై ఐస్ జీవితకాలాన్ని పెంచడమే కాదు, కొన్ని సందర్భాల్లో వాటి అవసరం లేకుండా కూడా చేస్తాయి. అమెరికాలో ఫైజర్ వ్యాక్సిన్‌ను తరలించేందుకు ఫెడెక్స్, యూపీఎస్ వంటి రవాణా కంపెనీలు థర్మో కింగ్‌కు చెందిన రిఫ్రిజిరేషన్ యూనిట్లను ఉపయోగిస్తున్నాయి. "అమెరికాలో మా వ్యాక్సిన్ల పంపిణీ అనుభవం భారతదేశంలో వ్యాక్సిన్ల సరఫరాలో సాయపడగలదు" అని కిశోర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆహారం, ఔషధాలు, వ్యాక్సిన్లు, ఇతర ముఖ్యమైన కార్గోకు సంబంధించి ఎండ్-టూ-ఎండ్ టెంపరేచర్ కంట్రోల్ సొల్యూషన్స్ అందించే థర్మోకింగ్ భారతదేశంలో 60 సహా అంతర్జాతీయంగా 900 మంది డీలర్లు, భాగస్వాములతో కూడిన నెట్‌వర్క్‌తో పనిచేస్తోంది. సూపర్ ఫ్రీజర్లతో పాటు వివిధ ప్రాంతాలు, డిమాండ్‌కు తగినట్టుగా రోడ్డు రవాణా పరిష్కారాలు (ట్రక్, ట్రైలర్లు), విమానయాన పరిష్కారాలు, సముద్ర రవాణా పరిష్కారాలు, కంటెయినర్లు, పోర్టబుల్ క్యూబ్స్ కూడా సంస్థ పోర్టుఫోలియోలో ఉన్నాయి.

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌గా నియామకంపై కళాకారుల హర్షం

రాజన్న సిరిసిల్ల, జులై 15: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గా మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ని మూడవసారి నియామకంపై పట్ల నృత్య కళానికేతన్ సేవా సంస్థ కళాకారుల గురువారం రోజున హర్షం కార్యక్రమం ఏర్పాటు చేశారు .

అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దూందాం కార్యక్రమాలతో గల్లీ నుంచి ఢిల్లీ వరకూ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటిన విషయం తెలిసిందే కళాకారుల ఆటపాటలు కళాకారుల కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు అర్హులైన కళాకారులకు మరో 500 మంది కళాకారులకు సాంస్కృతిక సారథి లో ఉద్యోగ అవకాశం కల్పించి నిరు పేద కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

ఇట్టి కార్యక్రమానికి సంస్థ గౌరవ అధ్యక్షులు కనపర్తి హనుమాన్లు అధ్యక్షుడు గంగ శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ ,నాగుల చంద్రశేఖర్, ఎర్రం రవిరాజా ,మల్లేశం ,వంగల శ్రీధర్ ,అన్నారం హరీష్ ,తదితర కళాకారులు పాల్గొన్నారు

విశాఖకు టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

హైదరాబాద్ , జులై 15:టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా విశాఖకు కార్గో సేవలను టీఎస్ ఆర్టీసీ గురువారం ప్రారంభించింది. సీఎం కేసీఆర్ సలహా మేరకు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనలతో ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా కార్గో, పార్సిల్ సేవల్ని టీఎస్ ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా కార్గో, పార్సిల్ సేవలను విస్తరించిన ఆర్టీసీ.. తాజాగా ఈ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విస్తరించింది.

ఏపీలో వ్యాపార కేంద్రాలైన విజయవాడ, విశాఖ పట్టణాలకు నేరుగా హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా కార్గో సర్వీసులను ఆర్టీసీ నడుపుతోంది. ఈ కార్గో వాహనాలు పటాన్ చెరు, మెహిదీపట్నం, లక్డీకాపూల్, సీబీఎస్ నుంచి అందుబాటులో ఉండనున్నాయి. కోదాడ, సూర్యాపేట, విజయవాడ, రాజమండ్రి, అన్నవరం, తుని మీదుగా ఈ వాహనాలు విశాఖకు చేరుకోనున్నాయి. ప్రయివేటు సర్వీసులతో పోలిస్తే.. టీఎస్ ఆర్టీసీ కార్గో ఛార్జీలు సమంజసంగా ఉండటంతో.. వినియోగదారులు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు అని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

వ్యాపారులు, వినియోగదారులకు మధ్య ఒక పటిష్టమైన సరుకు రవాణా వ్యవస్థగా టీఎస్ ఆర్టీసీ కార్గో పని చేస్తోందని ప్రత్యేక అధికారి ఎస్ కృష్ణకాంత్ తెలిపారు. ఇల్లు మారడం, గృహ నిర్మాణం, పరిశ్రమలకు సంబంధించిన వస్తువులు, ఫర్నీచర్‌తో పాటు ఇతరత్రా వస్తువులను తరలించేందుకు కార్గో వాహనాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. దూరం, వస్తు పరిమాణం బట్టి నిర్దిష్టంగా ఒకే రకమైన ధరలు నిర్ణయించామని స్పష్టం చేశారు. పూర్తి సమాచారం కోసం హ్టిజూం:/ /www.tsrtc.telangana.gov.inని (పార్సిల్ అండ్ కార్గో సర్వీస్) వెబ్‌సైట్‌ను చూడవచ్చని కృష్ణకాంత్ తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం!

హైదరాబాద్ , జులై 15:తెలంగాణలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆత్మహత్యాయత్నం చేసుకునే బాధితుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల తహశీల్దార్ కార్యాలయం ఓ మహిళ తన కూతురితో పాటు ఆత్మహత్యాయన్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. ఘనాపూర్ గ్రామానికి చెందిన రాములమ్మ (38) అనే మహిళ తన కూతురితో కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అయితే, స్థానికులు అడ్డుకోవడంతో .. వారు తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. భర్త చనిపోతే రైతు ఆర్థిక సహాయం కింద వచ్చిన డబ్బులు డ్రా చేయనివ్వకుండా ఎమ్మార్వో శ్రీనివాస్ రావు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రాములమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలకి ప్రజాసంఘాల నాయకులు మద్దతు పలికి నిరసనలో పాల్గొన్నారు. ఎమ్మార్వో శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనను అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులకు నిరసనకారులకు మధ్య వాగ్వాదం జరిగింది.ఘనాపూర్ గ్రామానికి చెందిన దండు సాయిలు అనే రైతు ఆర్థిక ఇబ్బందులతో 2017న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి అర్జి పెట్టుకోగా 2019లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేసింది. చెక్ రూపంలో వచ్చిన డబ్బు మృతుని భార్య రాములమ్మ, కుల్కచర్ల తహసీల్దార్ పేరిట జాయింట్ అకౌంట్‌లో జమ అయింది. వాటితో గేదెలు కొని జీవనం కొనసాగిద్దామనుకున్న బాధిత కుటుంబానికి చుక్కెదురైంది. బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసేందుకు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ 2019 నుండి కళ్ళరిగేలా తిరుగుతున్నానని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కుటుంబ పరిస్థితి బాగోలేక, చేసేదేమీలేక తహసీల్దార్ కార్యాలయం ముందే ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నట్లు రాములమ్మ తెలిపింది.

ఉద్యోగ ఖాళీలపై కేసీఆర్ సర్కస్ ఫీట్లు: రేవంత్

హైదరాబాద్ , జులై 15:ప్రభుత్వంలో ఉద్యోగ ఖాళీలపై కేసీఆర్ సర్కస్ ఫీట్లు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఖాళీలెన్నో తేల్చాలంటూ చేస్తోన్న హడావుడి మరో మోసానికి మాస్టర్ ప్లాన్‌లా ఉందన్నారు. 2020 డిసెంబర్‌లో బిస్వాల్ కమిటీ ఇచ్చిన పీఆర్సీ నివేదిక ప్రకారం 1.91 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నట్టు అధికారికంగా స్పష్టమైందని తెలిపారు. ఆ నివేదిక ఉండగా కొత్తగా లెక్కలు తేల్చేదేంటని ప్రశ్నించారు. 1.91 లక్షల ఖాళీలు ఉండగా.. 56 వేలు దాటడం లేదన్నట్టు దొంగ లెక్కలంటి అని నిలదీశారు. వివిధ కార్పొరేషన్లలో ఖాళీల సంఖ్య లెక్క తీయాలన్నారు. అన్నింటి పైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

తూర్పు లడఖ్, నాకు లా సమీపంలో చైనా కాంక్రీట్ శిబిరాలు

న్యూఢిల్లీ, జులై 15:భారత్‌తో ఉద్రిక్తతల నివారణకు చర్చలే ప్రాధాన్యమన్న చైనా తన వక్ర బుద్ధిని చాటింది. తూర్పు లడఖ్, ఉత్తర సిక్కింలోని నాకు లా సమీపంలో కాంక్రీట్ శిబిరాలను నిర్మిస్తున్నది. భారత్, చైనా సరిహద్దులోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వద్ద పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ)ని ఎక్కువ కాలం మోహరించేందుకు ఈ కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తున్నది. తన సైన్యాన్ని తక్కువ సమయంలో ఎల్ఏసీ వద్దకు పంపేలా సరిహద్దు సమీపంలో శాశ్వత కాంక్రీట్ శిబిరాలను చైనా నిర్మిం చింది. సరిహద్దు ప్రాంతానికి సమీపంలో చైనా నిర్మించిన ఈ శాశ్వత భవనాలను భారత నిఘా సంస్థలు గుర్తించాయి.ఉత్తర సిక్కింలోని నాకు లాకు కొన్ని కిలోమీటర్ల దూరంలో చైనా నిర్మాణాలను గుర్తించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తూర్పు లడఖ్, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలకు సమీపంలో కూడా చైనా నిర్మించిన కాంక్రీ ట్ శిబిరాలను గుర్తించినట్లు వెల్లడించాయి. ఆ సైనిక శిబిరాల నుంచి ఎల్ఏసీకి త్వరగా చేరుకు నేలా రహదారి సదుపాయాలను కూడా చైనా అభివృద్ధి చేసిందని ఆ వర్గాలు తెలిపాయి. సరిహద్దు ప్రాంతాల్లోని క్లిష్టమైన వాతావరణ పరిస్థితులను చైనా సైనికులు తట్టుకోలేక పోతున్నారని, ఈ ఆధునిక, భద్రతాపరమైన కాంక్రీట్ శిబిరాల నిర్మా ణాలతో ఆ సమస్యను చైనా అధిగమిస్తుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

ఎకిన్‌పుర్‌వాగులో చిక్కుకున్న ముగ్గురు సురక్షితం

జగిత్యాల, జులై 15:: జిల్లాలోని కోరుట్ల పట్టణ శివారు ఎకిన్‌పుర్‌వాగులో చిక్కుకున్న ముగ్గురు వ్యక్తులను అధికారులు సురక్షితంగా రక్షించారు. ఎకిన్‌పుర్‌కు చెందిన మక్కర్ల విజయ్, సంఘంకు చెందిన ఇల్లెందుల శ్రీనివాస్, కోరుట్ల పట్టణం అయ్యప్పగుట్టకు చెందిన సవుస్ వరదనీటిలో చిక్కుకున్నారు. విజయ్, శ్రీనివాస్ చిన్న గడ్డపై ఆశ్రయం పొందగా సవుస్ రాయిపై కూర్చున్నాడు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు తెల్లవారుజామున ఈ ముగ్గురు కలిసి ఎకిన్‌పుర్-సంఘం గ్రామాల మధ్య ప్రవహించే వాగుకు వెళ్లారు. కాగా ఒక్కసారిగా వాగులో వరద ప్రవాహం పెరగడంతో సహాయం కోసం అరిచారు. వీరి అరుపులు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ గౌస్ బాబా, తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ రాజశేఖర్ రాజ్, ఫైర్ ఆఫీసర్ పి.లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వాళ్లను రక్షించేందుకు ఈతగాళ్లను మోహరించారు. నలుగురు ఈతగాళ్లు ఈ ముగ్గురు చిక్కుకున్న ప్రదేశానికి చేరుకుని తాళ్ల సహాయంతో రక్షించారు. నాలుగు గంటలపాటు కొనసాగిన సహాయక చర్యలు మొత్తంమీద విజయవంతం అయ్యాయి.

వాట్సాప్ మెసేజ్‌లను ఆధారంగా పరిగణించం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జులై 15:వాట్సాప్ మెసేజ్‌లను కోర్టులో ఆధారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు ఓ తీర్పులో పేర్కొన్నది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో జరిగిన సంభాషణలకు సాక్ష్యం విలువ లేదని, అలాంటి వాట్సాప్ మెసేజ్‌లను కోర్టులో ఆధారంగా చూపరాదు అని కోర్టు తెలిపింది. వ్యాపారవేత్తలు కుదుర్కుకుంటున్న ఒప్పందాల్లో ఇలాంటివి అసలే వీలుకాదు అని సుప్రీం చెప్పింది. చీఫ్ జస్టిస్ ఎన్ వీ రమణ, జస్టిస్ ఏఎస్ బొపన్నా, హృషికేశ్ రాయ్‌లతో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఈ తీర్పు వెలువరించినట్లు తెలుస్తోంది. ఈ రోజుల్లో వాట్సాప్ మెసేజ్‌లకు ఎలాంటి ఆధారాలు ఉంటాయి.. ఏదైనా క్రియేట్ చేసన్తున్నారు, ఆ తర్వాత వాటిని డిలీట్ చేస్తున్నారని, అలాంటి వాట్సాప్ మెసేజ్‌లకు తాము విలువ ఇవ్వడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి తెలిపారు. మరోవైపు వాట్సాప్ ప్రైవసీ పాలసీ విషయంలో ఆ సంస్థకు, కేంద్రానికి మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.

అభివృద్ధే మా ఎజెండా : మంత్రి ఐకే రెడ్డి



నిర్మల్, జులై 15:: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ ప్రధాన ఎజెండా. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణ సమీపంలోని గండి రామన్న శ్రీ సాయి బాబా ఆలయంలో రూ. 25 లక్షలతో చేపట్టిన ఆలయ ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. జిల్లా లోని ప్రధాన ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తుల ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. టీఆర్ఎస్ హయాంలో పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం గుడ్డి విమర్శిస్తున్నాయని తెలిపారు.

మేము గుడులు కట్టిస్తున్నామా? గుళ్లలోని లింగాలను మింగుతున్నామా? అన్నది ప్రజలకు తెలుసన్నారు. నోరును అదుపులో పెట్టుకోవాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం ఇకనైనా మానుకోండని సూచించారు.ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. మీ విమర్శలే దీవెనలుగా మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకొస్తూ నిర్మల్ నియోజకవర్గాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తూనే ఉంటామన్నారు.

ఇది బెంగాలీలను అవమానించడమే : ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక బహిర్గతంపై దీదీ మండిపాటు

కోల్‌కతా, జులై 15:: పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల అనంతర అల్లర్లపై ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక బహిర్గతం కావడం పట్ల సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. న్యాయవ్యవస్థను గౌరవించాలని వ్యాఖ్యానించారు.

ఇది రాజకీయ కక్షసాధింపు కాకుంటే ఈ నివేదికను వారు ఎలా లీక్ చేస్తారని దీదీ నిలదీశారు. బెంగాల్‌లో ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై పాలక తృణమూల్ సర్కార్ పాత్రను తప్పుపడుతూ ఎన్‌హెచ్‌ఆర్సీ తుది నివేదికను కలకత్తా హైకోర్టుకు గురువారం సమర్పించింది. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలు బయటకు రావడం పట్ల దీదీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బెంగాలీల ప్రతిష్టను దిగజార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ రాజకీయ కక్షసాధింపునకు దిగుతున్నారని ఆమె ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఇతర ఏజెన్సీలను వాడుతూ ప్రత్యర్థులపై రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. బెంగాల్‌కు సరిపడా కొవిడ్-19 వ్యాక్సిన్లను కేంద్రం సరఫరా చేయడం లేదని ఆరోపించారు. తమకు 14 కోట్ల వ్యాక్సిన్ డోసులు అవసరమైతే ఇప్పటివరకూ కేవలం 2.12 కోట్ల వ్యాక్సిన్లనే పంపారని తెలిపారు. 18 లక్షల వ్యాక్సిన్లను సొంతంగా తాము కొనుగోలు చేశామని చెప్పారు. కొన్ని రాష్ట్రాలకు వ్యాక్సిన్లు భారీగా పంపుతుండగా మరికొన్ని రాష్ట్రాలకు తక్కువగా పంపుతున్నారని అన్నారు.

పెండింగ్‌లో ఉన్న మ్యూటేషన్ దరఖాస్తులకు 2 రోజుల్లో పరిష్కార మార్గం చూపాలి : అదనపు కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్

-వేములవాడ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

-మ్యూటేషన్, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తుల పరిశీలన, మంజూరు, తదితర విషయలపై ఆరా...

రాజన్న సిరిసిల్ల, జులై 15: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ పేరు మార్పిడి దరఖాస్తులకు 2 రోజుల్లో పరిష్కార మార్గం చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన వేములవాడ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, మ్యూటేషన్, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తుల పరిశీలన, మంజూరు, తదితర విషయాలపై ఆరా తీశారు.

వేములవాడ మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న 53 మ్యూటేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి 2 రోజుల్లో పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే టీఎస్ బీ పాస్ సైట్ లో దరఖాస్తు చేసుకున్న 19 భవన నిర్మాణ అనుమతులకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ఈరోజు సాయంత్రం కల్లా అర్హులైన వారికి అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.

అలాగే పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ఆరా తీశారు. ప్రగతిలో ఉన్న డంపింగ్ యార్డు, మార్కెట్, వైకుంఠధామం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.